



# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com

ఫోన్ : 0891- 2844000

13 to 19 ఫిబ్రవరి 2022

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan

సంపుటి : 1 | సంచిక : 2 | పేజీలు : 4


## ప్రగతి వీచిక... నవ్య ఆలోచనల వేదిక.. ఏయూలుక్స్

**-విశ్వవిద్యాలయం ప్రగతిని ప్రస్ఫుటం చేసే విధంగా 'ఏయూ లుక్స్'**

**-ఏయూ సమాచార వారపత్రికను ఆవిష్కరించిన వీసీ**




**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** విశ్వవిద్యాలయ ప్రగతి వీచిక...నవ్య ఆలోచనల వేదికగా...ఏయూ లూక్స్ వారపత్రిక నిలచింది. ఆంధ్రవిశ్వవిద్యాలయం ప్రగతిని స్పష్టుటం చేస్తూ తీర్చిదిద్దిన సమగ్ర వార్తా సంచిక ఆవిష్కరణ 14వ తేదీ ఉదయం ఏయూ సెనేట్ మందిరం వేదికగా ఘనంగా నిర్వహించారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ప్రారంభోత్సవ సంచికను ఆవిష్కరించారు. రంగురంగుల పేజీలతో ఏయూ లుక్స్ అందరికీ లుక్స్‌కి తనవైపు తిప్పుకునేలా చేసింది. ప్రారంభ సంచికలో ఏయూ వ్యవస్థాపక ఉపకులపతి 'కట్టమంచితో తొలి అడుగు' కథనం ఆ మహనీయుని జీవితాన్ని, కార్యదక్షతను కళ్లకు కట్టింది.

ఆవిష్కరణ అనంతరం వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ప్రిన్సిపాల్స్, విభాగాధిపతులను ఉద్దేశించి మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న డిజిటల్ విప్లవంలో ప్రతీ వ్యక్తి భాగం కావాల్సిన అసవరం ఉందన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయ విభాగాలకు సంబంధించిన వైవిధ్యమైన అభివృద్ధి కార్యక్రమాలను దీనిలో పొందుపరచాలని సూచించారు. ప్రతీ విభాగం భాగస్వామ్యం దీనిలో కనిపించాలని తెలిపారు.సాంకేతిక ప్రగతి నేపథ్యంలో సమాజ స్వరూపం పూర్తిగా మారిపోతోంద`న్నారు. దీని ప్రభావం మానవ జీవనంపై ప్రభావం చూపుతుందన్నారు. నేడు మీడియా మాధ్యమం ప్రింట్, ఫోటో, వీడియో రూపాలుగా రూపాంతరాలను

....2 పేజీలో

## ఏయూ వేదికగా వైజ్ఞానిక వారోత్సవాలు



**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** ఎన్నో ప్రతిష్టాత్మక కార్యక్రమాలు నిర్వహించిన ఆంధ్రా యూనివర్సిటీ మరో అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది. విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించే సదస్సులు, సమావేశాల నిర్వహణకు వేదికగా పేరుగాంచిన ఏయూ జాతీయ స్థాయిలో మరో అరుదైన అవకాశాన్ని పొందింది. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు కావడంతో దేశ వ్యాప్తంగా 75 విద్యా సంస్థల్లో మాత్రమే నిర్వహించ తలపెట్టిన వారోత్సవాలను విశాఖ ఆంధ్ర విశ్వవిద్యాలయంలో నిర్వహించను న్నారు. ఈ వారోత్సవాలు ఫిబ్రవరి 22 ప్రారంభమై 28న ముగుస్తాయి. ప్రారంభోత్సవం నాడు జాతీయ స్థాయి లో ఢిల్లీలో జరిగే ప్రారంభ కార్య క్రమాన్ని కూడా ఆన్‌లైన్లో వీక్షించేందుకు వీలుగా ఏర్పాటు చేస్తున్నారు. ముగింపు రోజున ప్రాధాని ప్రసంగాన్ని కూడా ఆన్‌లైన్‌లో ప్రదర్శిస్తారు. విశాఖ ఏయూలో కార్యక్రమాన్ని ఎన్.ఎస్.టి.ఎల్ సంచాలకులు ప్రారంభించగా ముగింపు కార్యక్రమానికి విశాఖ స్టీల్ ప్లాంటు సీఎండీ అతిథిగా హాజంవుతారు. 75 సంవత్సరాల్లో భారత దేశం శాస్త్ర సాంకేతిక రంగాల్లో సాధించిన ప్రగతిని వివరిస్తారు. ప్రఖ్యాత సంస్థలైన డి.ఆర్.డి.ఓ, డి.ఎస్.టి. ఇస్రో తదితర పరిశోధన సంస్థల శాస్త్రవేత్తలు వారోత్సవాలను రూపొందించారు. కార్యక్రమాల్లో భాగంగా 75 వైజ్ఞానిక చలన చిత్రాలు ప్రదర్శిస్తారు.

....2 పేజీలో

## నవ్య ఆలోచనలే నేటి తరానికి పెట్టుబడి

**-డిజిటల్ మార్కెటింగ్‌లో సర్టిఫికేట్ కోర్సును పూర్తిచేసిన విద్యార్థులు**

**-సర్టిఫికేట్లు అందజేసి అభినందించిన వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి**

....3 పేజీలో



### సాంకేతిక బదలాయింపు దిశగా

## ఏయూ అడుగులు

**-ఏయూ అభివృద్ధి చేసిన సాంకేతికతను వాణిజ్య పరంగా వినియోగించే దిశగా ఒప్పందం**

....2 పేజీలో




### పరిశోధకుల హాస్టల్‌లో

## అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

**రూ 41 లక్షల వ్యయంతో ఆధునీకరణ పనులు**



**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** జి.ఎం.సి బాలయోగి పరిశోధకుల వసతిగృహంలో నూతనంగా అభివృద్ధి చేసిన మౌళిక వసతులను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ఈ నెల 12న ప్రారంభించారు. చీఫ్ వార్డెన్, ప్రిన్సిపాల్స్‌ను భాగం చేస్తూ ప్రతీ విభాగం వారితో ప్రారంభింపచేసారు. నూతనంగా అభివృద్ధి చేసిన హాస్టల్ మెస్, టాయిలెట్స్ బ్లాక్‌లకు అందుబాటులోకి తీసుకువచ్చారు. విద్యార్థులకు అవసరమైన నూతన మౌళిక వసతులను కాలానుగుణంగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఏయూ చీఫ్ ఇంజనీర్ ఆర్.శంకర రావు మాట్లాడుతూ 19 లక్షలతో కిచెన్‌ను, రూ 22 లక్షలతో టాయిలెట్స్ బ్లాక్‌లు పూర్తిగా ఆధునీకరించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, హాస్టల్ చీఫ్ వార్డెన్ ఆచార్య బి.మునిస్వామి, సహాయ వార్డెన్‌లు ఆచార్య వి.సిద్దయ్య, డాక్టర్ లక్ష్మీ నారాయణ, ప్రిన్సిపాల్స్ ఆచార్య కె.శ్రీనివాస రావు, పేరి శ్రీనివాస రావు, పి.రాజేంద్ర కర్మార్కర్, ఎస్.కె భట్టి, వై.రాజేంద్ర ప్రసాద్, పాలక మండలి సభ్యులు ఆచార్య టి.శోభశ్రీ, ఆచార్య క్రిష్ణమంజరి పవార్, అకడమిక్ డీన్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు, స్టూడెంట్ అఫైర్ డీన్ ఆచార్య ఎన్. విజయ్‌మోహన్, ఆచార్య ఎన్.ఏ.డి పాల్, ఎడ్యుకేషన్ విభాగం హెడ్ డాక్టర్ టి.షారోన్ రాజు పాల్గొన్నారు.



# ప్రగతి వీచిక.. నవ్య ఆలోచనల వేదిక ఏయూ లుక్స్

మొదటి పేజీ తరువాయి

చెందుతోందన్నారు. వీటికి అనుగుణంగా త్వరలో డిజిటల్ రూపంలోకి సైతం ఏయూ అడగులు వేస్తోందన్నారు. దశల వారీగా డిజిటల్ మీడియాలోకి ఏయూ ప్రవేశిస్తుందన్నారు. విలువను సృష్టిస్తూ, విశ్వవిద్యాలయానికి మరింత విలువను జోడించే విధంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. నేడు పరిశ్రమలు గ్రోత్‌మైండ్‌సెట్ కలిగిన యువతను కోరుకుంటోందన్నారు. వీరిలో అత్యుత్తమ నైపుణ్యాలను కలిగి ఉండటం ఎంతో అవసరమన్నారు. దీనికి అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి యువతను తీర్చిదిద్దే దిశగా పనిచేస్తున్నారన్నారు. నైపుణ్యాలను అందించే క్రమంలో మైక్రోసాఫ్ట్ లైసెన్స్‌తో 64 సర్టిఫికేట్ కోర్సులను యువతకు ఉచితంగా అందించే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఇటువంటి నూతన ప్రయోగాత్మక కార్యక్రమాల ఫలితంగా విశ్వవిద్యాలయంలో ఆరోగ్యకరమైన పోటీ తత్వాన్ని పెంపొందించడం సాధ్యపడుతుందన్నారు. వ్యక్తిగా వర్సిటీలో ఆచార్యులు సాధించే ప్రగతిని విభిన్న విభాగాల ఆచార్యులకు, పరిశోధకులకు, విద్యార్థులు తెలుసుకోవడానికి ఏయూ లుక్స్ కృషిచేస్తుందన్నారు. త్వరలో ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ప్రవేశం పొందే పరిశోధకులను సమాజ ఉపయుక్తంగా, సమాజ సమస్యలను పరిశోధన అంశంగా తీసుకునే దిశగా ప్రోత్సహిస్తామన్నారు. పరిశ్రమలకు, సమాజానిక ఉపయుక్తంగా నిలచే విధంగా పరిశోధనలు జరగాలన్నారు.

ఏయూరిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో జరిగే ప్రతీ సామాజిక, సాంస్కృతిక, అభివృద్ధి కార్యక్రమాలను దీనిలో పొందు పరచాల్సిన అవసరం ఉందన్నారు. విశ్వవిద్యాలయం అభివృద్ధిని ప్రస్ఫుటం చేసే ఒక విలువైన సంపదగా ఏయూ లుక్స్ నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు ఆచార్య టి.శోభశ్రీ, డాక్టర్ జేమ్స్ స్టీఫెన్, మీడియా రిలేషన్స్ డీన్ ఆచార్య చల్లా రామక్రిష్ణ, ప్రిన్సిపాల్స్ ఆచార్య కె.శ్రీనివాస రావు, పేరి శ్రీనివాస రావు, వి.విజయలక్ష్మి, వై.రాజేంద్ర ప్రసాద్, ఎస్.కె భట్టి, పి.రాజేంద్ర కర్మార్కర్, దూరవిద్య సంచాలకులు ఆచార్య కె.విశ్వేస్వర రావు, డీన్‌లు టి.షారోన్ రాజు, కె.బసవయ్య, వి.సిద్దయ్య,కె.రమాసుధ, డి.లలిత భాస్కరి, ఎన్.కిషోర్ బాబు, ఎన్.విజయ మోహన్,ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్త డాక్టర్ ఎస్.హరనాథ్, విభాగాధిపతులు, అధికారులు, ఆచార్యులు పాల్గొన్నారు.

# సమాజ అవసరాలే పరిశోధనాంశాలు

మొదటి పేజీ తరువాయి

త్వరలో విశ్వవిద్యాలయంలో పరిశోధకుల నియయామకాల జరుగుతాయన్నారు. సమాజ, పరిశ్రమల అవసరాలు, సమస్యలే పరివోధన అంశాలుగా స్వీకరిస్తామని వీసీ ప్రసాదరెడ్డి తెలిపారు. మన చుట్టూ ఉన్న సమాజంలో ఉన్న సమస్యలకు పరిష్కారాలు చూసే దిశగా ప్రతి పరిశోధన కొనసాగాలని కోరుకుంటున్నామని ఈ ధిశగా విభాగాధిపతులు తగిన పరిష్కారాఅను చూపడం ఎంతో అవసరమన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ శిభాగాలలో జరిగే ప్రతి సామాజిక, సాంస్కృతిక, అభివృద్ధి కార్యక్రమాన్ని దీనిలో ప్రచురిస్తామన్నారు. కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు ఆచార్య టి. శోభశ్రీ, డాక్టర్ జేమ్స్ స్టీఫెన్, మీడియా రిలేషన్స్ డీన్ ఆచార్య చల్లా రామకృష్ణ, ప్రిన్సిపాల్స్ ఆచార్య పి.రాజేంద్ర కర్మాకర్, పేరి శ్రీనివాసరావు, కె. శ్రీనివాసరావు, వి.విజయలక్ష్మి, ఎస్.కె.బట్టి, వై.రాజేంద్ర ప్రసాద్, దూరవిద్య సంచాలకులు ఆచర్య కె.విశ్వేశ్వరరావు, డీన్‌లు అధికారులు, విభాగాధిపతులు, ఆచార్యులు పాల్గొన్నారు.

# ఏయూ వేదికగా వైజ్ఞానిక వారోత్సవాలు

మొదటి పేజీ తరువాయి

75 ఆవిష్కరణలు, నమూనాలతో ప్రదర్శన ఏర్పాటు చేస్తారు. ప్రముఖ శాస్త్రవేత్తలతో 75 వైజ్ఞానికి ప్రదర్శనలు ఉంటాయి. శాస్త్ర సాంకేతిక రంగాల్లో 75 పోస్టర్లను ప్రదర్శిస్తారు. 75 భవిష్యత సాంకేతికక పరిజ్ఞానాలపై అవగాహన కల్పిస్తారు. 75 మందికి బహుమతులు ఇస్తారు. ఆవిష్కరణలను నమూనాలను ఏయూలోని బి.ఎల్.ఎన్ సమావేశ మందిరంలో ప్రదర్శిస్తారు. పుస్తక ప్రదర్శన కార్యక్రమం కూడా అక్కడే ఉంటుంది. ఏయూలోని జువాలజీ, జియాలజీ, బోటనీ తదితర ప్రయోగశాలను విద్యార్థులు చూసేలా ఏర్పాటు చేస్తున్నారు. ప్రసంగాలు ఫార్మసీ లెక్చర్ హాల్లోనూ, వైజ్ఞానిక చలన చిత్రాల ప్రదర్శన భౌతిక శాస్త్ర విభాగంలోనూ నిర్వహించనున్నారు. తాడేపల్లిగూడెం నిట్ అచార్యుల పర్యవేక్షణలో ఏయూలో కార్యక్రమాలు జరుగుతాయి. ప్రతి రోజు 300 మంది విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరయ్యేలా ఏర్పాటు చేస్తున్నట్లు ఏయూ వీసీ ప్రసాదరెడ్డి వివరించారు.

# సాంకేతిక బదలాయింపు దిశగా ఏయూ అడుగులు

మొదటి పేజీ తరువాయి

**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** సాంకేతికతను బదలాయింపు చేసే దిశగా అడుగులు వేసింది. దీనిలో భాగంగా ఏయూ అభివృద్ధి చేసిన సాంకేతికతను వాణిజ్య పరంగా వినియోగించే దిశగా ఒప్పందం చేసుకుంది. ఏయూ బయోకెమిస్ట్రీ విభాగం ఆచార్యులు డాక్టర్ అపరంజి అభివృద్ధి చేసిన సాంకేతికతను ఉపయుక్తంగా నిలుపుకుంటూ టైప్ 2 డయాబెటిస్‌ను గుర్తించే పోర్టబుల్ బయోసెన్సార్‌లను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. దీనిలో భాగంగా నగరానికి చెందిన అక్షయ ఇన్నోటెక్‌తో అవగాహన ఒప్పందం చేసుకుంది. ఈ సందర్భంగా అక్షయ ఇన్నోటెక్ నిర్వాహకులు శరత్ మాట్లాడుతూ ఆంధ్రవిశ్వ విద్యాలయం ఇచ్చిన అవకాశానికి కృతజ్ఞతలు తెలిపారు. విశ్వవిద్యాలయంతో మరిన్ని అంశాలలో కలసి పనిచేస్తామన్నారు.కార్యక్రమం లో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి చేసిన సాంకేతికతలను వాణిజ్య అవసరాలకు ఉపయుక్తంగా మార్పు చేయడం మంచి పరిణామమన్నారు. భవిష్యత్తులో వర్సిటీ నుంచి ఇటువంటి సాంకేతికత బదలాయింపులు మరిన్ని జరగాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు, ఐపిఆర్ చెయిర్ ప్రొఫెసర్ డాక్టర్ హనుమంతు పురుషోత్తం, విభాగాధిపతులు, ఆచార్యులు, డీన్‌లు పాల్గొన్నారు.







# ప్రశాంత నిలయంగా యోగా విభాగం

## డిప్లొమా, ఎంఏ పీజీ కోర్సులపై విద్యార్థుల ఆసక్తి

## యోగాతో, శారీరక, మానసిక ఒత్తిడి మటు మాయం

**ఏయూ మ్యాస్ ఫిబ్రవరి:** ఆంధ్ర విశ్వవిద్యాలయం యోగా విభాగం ఒక ప్రశాంత నిలయంగా ప్రఖ్యాతి చెందింది. విశాఖ బీచ్ రోడ్డు కు వంద మీటర్ల దూరంలో ఉన్న యోగా విభాగం నాలుగు ఎకరాల్లో విస్తరించి ఉంది . యోగా విభాగంలో పచ్చటి చెట్లు, పచ్చిక బయళ్లు, మరో పక్క సముద్రతీరం ఉండడం తో ఎంతో ఆహ్లాదంగా, మానసిక ప్రశాంతత లభిస్తోంది. ఈ విభాగంలో యోగా భ్యాసం చేసేందుకు అనువుగా భవన సముదాయం కలిగి ఉంది . యోగాభ్యాసం ద్వారా శారీరక రుగ్మ తలు మటుమాయం అవుతాయి. యోగా సాధన చేసే వారు మంచి రోగనిరోధక శక్తి కలిగి ఉంటారు. ఏకాగ్రత , జ్ఞాపక శక్తి వృద్ధి చెందుతుంది. మానసిక శాంతి , పాజిటివ్ థింకింగ్ అభివృద్ధి చెందుతుంది. మనస్సును ఇంద్రియాలను నియంత్రించి అదుపులో ఉంచుకునేందుకు యోగా సాధన ఉపయోగపడుతుంది . ఈ విభాగం లో ఎం.ఏ యోగా డిప్లమా యోగా , పీహెచ్‌డీ, సర్టిఫికేట్ కోర్సులు నిర్వహిస్తు న్నారు. ఈ కోర్సులు చదివేందుకు విదేశీ విద్యా ర్థులు సైతం ఆసక్తి చూపుతు న్నారు. ఈ విభాగంలో సీనియర్ ఆచార్యుల తోపాటు విభాగం హెడ్ డాక్టర్ రమేష్ యోగా తరగతులు నిర్వహణకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. సీనియర్ ఆచార్యులు డాక్టర్ ఓఎస్ఆర్ భానుకుమార్ హనరరీ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారన్నారు.

### ఏయూ యోగా కోర్సులకు చాల ప్రాముఖ్యత



యోగా విభాగం 1985 లో భారత పూర్వ అధ్యక్షులు జ్ఞాని జైల్ సింగ్ చేతులు మీదుగా ఆవిష్కరిం చారు. ఇక్కడ యోగా థెరపీపై తరగతులు, జనరల్ యోగా తం॑గతులు, నేచోరోపతి నిర్వహిస్తున్నాం .. యోగా విభాగంలో పిహెచ్ డి తోపాటు డిప్లమా ఇన్ యోగా 60 సీట్లు , పిజీ డిప్లొమ్లా యోగా 60సీట్లు , ఎం.ఏ యోగా 30 సీట్లు, సర్టిఫికేట్ కోర్సులు కూడా విద్యార్థులకు అందుబా టులో ఉంచామ న్నారు. యోగా తరగతులు ప్రతి రోజు ఉదయం 6 నుంచి 10 గంటల వరకు , సాయంత్రం 4 నుంచి 7 వరకు ఉంటాయన్నారు. ఎం. ఎ. యోగా పీజీ కోర్సు తరగతులు ఉదయం 8 గంటల నుంచి 1.30 వరకు, డిప్లమా ఇన్ యోగా కోర్సు సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకు ఉంటాయి.

– హెడ్ డాక్టర్ కె . రమేష్, ఏయూ యోగా విభాగం

### పిల్లలకు నేర్పేందుకు యోగా తరగతుల్లో చేరాను

నా పిల్లలకు యోగ సాధన చేయించేందుకు నేను యోగా పీజీ డిప్లొమాలో చేరాను. అదే విధంగా మానసిక ప్రశాంతత, ఆరోగ్యం కోసం ఎంతగానో ఉపయోగపడుతుంది.



నేను బీఎస్‌సీ కంప్యూటర్ సైన్స్ చేశాను ఐనప్పటికీ యోగా చెయ్యాలని ఎంతో ఆసక్తి ఉండేది. ఆంధ్ర విశ్వ విద్యాలయంలో యోగా డిప్లొమో ఎడ్యుకేషన్‌లో సీటు రావడం చాలా ఉపయోగకరంగా ఉంది.

–పి. లీలావతి

### గ్రూప్స్‌కు ప్రిపేర్ అయ్యేందుకు యోగా అవసరం



నేను పాండిచ్చేరి యూనివర్సిటీలో బిటెక్ మెకానికల్ చేశాను. ప్రస్తుతం గ్రూప్స్ ప్రిపేర్ అయ్యేందుకు సమాయత్తం అవుతున్నాను. ఈ సమయంలో మైండ్ ఫ్రీగా ఉండేందు కు, మానసిక ప్రశాంతతో ఎటువంటి ఒత్తిడి లేకుండా చదువుకొనేందుకు యోగా డిప్లొమా కోర్సులు చేరాను.

–సన్ని సూర

### సమాజ సేవ చేసేందుకే యోగా లో చేరాను



వృద్ధులకు, మధుమేహ రోగులకు, బీపీ రోగులకు యోగా క్యాంపులు నిర్వహించేందు కు నేను యోగాలో పీహెచ్‌డీ చేస్తున్నాను. నేను శ్రీలంక నుండి వచ్చి ఇక్కడ యోగా పీహెచ్‌డీ చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది. శ్రీలంకలో నేను జర్నలిస్టుగా పనిచేస్తున్నాను. నేను శ్రీలంక వెళ్లి యోగా క్యాంపులు నిర్వహిస్తాను. ఇప్పటికే 5 క్యాంపులు చేశాను. ప్రతి 6 నెలలకు ఒక క్యాంపు నిర్వహిస్తాను.

–తక్షిల

# ఫ్యాకల్టీ ఇండక్షన్ ప్రోగ్రాం ప్రారంభం



ఏయూ న్యూస్, ఫిబ్రవరి : న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్యవిజయలక్ష్మి ఆంధ్రవిశ్వవిద్యాలయం మానవ వనరుల అభివృద్ధి కేంద్రం ఆధ్వర్యంలో నెల రోజులు పాటు నిర్వహించే ఫ్యాకల్టీ ఇండక్షన్ ప్రోగ్రాం గురువారం నుంచి ప్రారంభం అయింది . ఈ సందర్భంగా ఏయూ డాక్టర్ బి.ఆర్ . అంబేద్కర్ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వి . విజయలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ కోర్సును ప్రారంభించారు . ఫిబ్రవరి 16 నుంచి మార్చి 15 వ తేదీ వరకూ ఈ ఫ్యాకల్టీ ఇండక్షన్ ప్రోగ్రాం జరుగుతుందని . బో ధన కు అవసరమైయ్యే నైపుణ్యాలను అధ్యయన అధ్యాపక మెలకువలు గురించి వివరించారు . ఆచార్య ఎన్.ఎ.డి. పాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ప్రోత్సాహంతో వివిధ శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు . దేశంలో ఉన్న 56 బోధన ప్రేరణ శిక్షణ కేంద్రాలలో ఆంధ్రవిశ్వకళాపరిషత్తు అగ్రగామిగా ఉందన్నారు . నెలరోజు శిక్షణలో నిష్ణాతుల యిన అధ్యాపకులతో శిక్షణ అందించడం జరుగుతుందన్నారు . ఇంజనీరిగ్ డీన్ ఆచార్య వజీర్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు .




ఏయూ లుక్స్ ఈ సంచిక ప్రారంభిస్తున్న లా కాలేజి ప్రిన్సిపాల్ ఆచార్య విజయలక్ష్మి , ఏయూ వీసీ ప్రొఫెసర్ పి.వి.జి.డి. ప్రసాద్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. కృష్ణమోహన్, ఇ.సి. మెంబర్ ఆచార్య శోభశ్రీ, ఆచార్య స్టీఫెన్, కంప్యూటర్ విభాగం ఆచార్యులు, ప్రిన్సిపాల్ ఆచార్య పి. శ్రీనివాసరావు, ఆచార్య కె.శ్రీనివాసరావు, ఆచార్య రాజేంద్ర ప్రసాద్ కంప్యూటర్ విభాగం, ఆచార్యులు డైరెక్టర్‌లు, డీన్‌లు, అధికారులు

## పీజీ పరీక్షల డీన్‌గా ఆచార్య డి.వి.ఆర్ మూర్తి



**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** పీజీ పరీక్షల డీన్‌గా ఆచార్య డి.వి.ఆర్ మూర్తి నియమితులయ్యారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ నుంచి నియామక ఉత్తర్వులను స్వీకరించారు. ఆచార్య డి.వి.ఆర్ మూర్తి యూజీ పరీక్షల డీన్‌గా, జర్నలిజం విభాగాధిపతిగా, విదేశీ బాషల అధ్యయన కేంద్రం, జపాన్ అధ్యయన కేంద్రం సంచాలకునిగా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా ఆచార్య డి.వి.ఆర్ మూర్తిని విశ్వవిద్యాలయ ఆచార్యులు, పరీక్షల విభాగం అధికారులు, ఉద్యోగులు అభినందించారు.

ఈ సందర్భంగా వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ప్రణాళికా బద్ధంగా పరీక్షల నిర్వహణ, సత్వరం ఫలితాలను అందించడానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

## క్లౌడ్ కంప్యూటింగ్‌పై వెబినార్




**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :**ఆంధ్రవిశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'సాఫ్ట్‌వేర్ ట్రెండ్స్ ఇన్ క్లౌడ్ ' అంశంపై వెబినార్‌ను నిర్వహించారు. క్లౌడ్ కంప్యూటింగ్‌కు ప్రాధాన్యత పెరుగుతున్న నేపథ్యంలో ఉపయుక్తంగా ఈ సదస్సును నిర్వహించారు. ఈ రంగంలో నూతన పోకడలు అధ్యయనం చేయడం, నిపుణుల సూచనలు అందించడం వెబినార్ ప్రధాన ఉద్దేశం. వెబినార్‌కు దేశ వ్యాప్తంగా 232 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.వీరిలో విద్యార్థులు, ఆచార్యులు, పరిశోధకులు ఉన్నారు. వెబినార్‌లో భాగంగా ఎడ్జ్, క్లౌడ్-నేటివ్ అప్లికేషన్స్, ఆపరేటింగ్ మోడల్స్, రిమోట్-వర్చువల్ డెస్క్‌టాప్స్ తదితర అంశాలపై వెబినార్‌లో విశిష్ట ప్రసంగాలు ఏర్పాటు చేశారు. నార్త్ అమెరికాలోని టొయోటా సంస్థ ఇంజనీరింగ్ విభాగం డైరెక్టర్ కిషోర్ జొన్నలగడ్డ కీలకోపన్యాసం అందించారు. తన ప్రసంగంలో భాగంగా ఆర్కిటెక్చర్ ఆఫ్ క్లౌడ్, డెవలప్‌మెంట్ ఆఫ్ ప్రోగ్రామ్స్ ఇన్ క్లౌడ్, ప్రస్తుత విధానాలలో క్లౌడ్ కంప్యూటింగ్ ప్రత్యేకత, విశిష్టతలను వివరించారు.

## ఆఫ్గనిస్థాన్ క్రికెట్ టీమ్‌కు అభినందనలు



**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** ఆఫ్గనిస్తాన్ విద్యార్థులతో క్రికెట్ మ్యాచ్ ఫిబ్రవరి లో జరిగింది. ఈ సందర్భంగా ఆఫ్గనిస్థాన్ విద్యార్థులు, ఏయూ విద్యార్థులు వారి వారి జాతీయ గీతాలు ఆలపించారు. అనంతరం ఆంధ్రవిశ్వవిద్యాలయంలో డివైఎఫ్ఐ వ్యాయామ విద్యావిభాగం క్రీడా మైదానంలో ఎంపిఇడి విద్యార్థులకు ఆఫ్గనిస్తాన్ విద్యార్థులకు టి 8 క్రికెట్ మ్యాచ్ జరిగింది . ఈసందర్భంగా ఏయూ స్టూడెంట్ ఎఫైర్స్ డీన్ ఆచార్య ఎన్ . విజయమోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ వర్సిటి లో పిజి చదువుతున్న ఆఫ్ఘనిస్తాన్ విద్యార్థులు పూర్తి క్రికెట్ టీం ఏర్పడి ఈ మ్యాచ్‌లో ఆడుతుందన్నారు . ఈసందర్భంగా ఈ మ్యాచ్లో ఏయూ ఎంపిఇడి విద్యార్థులు బ్యాటింగ్ చేసి 8 ఓవర్లలలో 4 వికెట్లు నష్టానికి 88 పరుగులు చేసారు. అనంతరం ఆఫ్గన్ విద్యార్థులు 8 ఓవర్లలో 7 వికెట్లు నష్టానికి 63 పరుగులు చేసారు. ఈ మ్యాచ్లో ఎంపిఇడి విద్యార్థులు 26 పరుగులుతో విజేతగా నిల్చారు. డాక్టర్ శివప్రసాద్ . డీవైఎఫ్ఎన్ఐ రఘురాజు . కార్యదర్శి రాజు , శ్రావణ్ , శ్రీరామ్ సాయి , అశితోష్ తదితరులు పాల్గొన్నారు .

# నవ్య ఆలోచనలే నేటి తరానికి పెట్టుబడి



**-డిజిటల్ మార్కెటింగ్‌లో సర్టిఫికేట్ కోర్సును పూర్తిచేసిన విద్యార్థులు**

**-సర్టిఫికేట్లు అందజేసి అభినందించిన వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి**



**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** సాంప్రదాయ వ్యాపారానికి కాలం చెల్లిపోతోంది. ఆధునిక సాంకేతికతలతో కూర్చున్న చోటు నుంచి మనసుకు నచ్చిన వస్తువులు కొనుగోలు చేసే అవాకశం లభించింది. డిజిటల్ మార్కెటింగ్ వ్యాపార విధానాన్ని, స్వరూపాన్ని సమూలంగా మార్చివేసింది. నేటితరం ఆలోచనలకు అనుగుణంగా సత్వర సేవలు, వస్తువులు అందించే విధంగా డిజిటల్ మార్కెటింగ్ నిలుస్తోంది అనడంలో సందేహం లేదు.

నవ్య ఆలోచనలే నేటి తరానికి పెట్టుబడిగా నిలుస్తున్నాయని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం ఏయూ సెనేట్ మందిరంలో డిజిటల్ మార్కెటింగ్‌లో గూగుల్ సర్టిఫికేట్ కోర్సును పూర్తిచేసిన డాక్టర్ వి.ఎస్ క్రిష్ణ కళాశాల విద్యార్థులకు సర్టిఫికేట్లను ప్రధానం చేశారు. అనంతరం మాట్లాడుతూ సృజనాత్మక ఆలోచనలు కలిగి ఉండటం, సమాజ అవసరాలకు పరిష్కారాలు చూపడం ఎంతో అవసరమన్నారు.

ఆన్‌లైన్ కోర్సులను అభ్యశించడం వలన వైవిధ్యమైన జ్ఞానం పొందడం సాధ్యపడుతుందని అన్నారు. రానున్న అర్థశతాబ్ధం ఎన్నో ఆవిష్కరణలకు నాందిగా నిలుస్తుందన్నారు. ఉపాధి కోసం యంత్రాలలో పోటీ పడవలసిన అవసరం ఏర్పడుతుందన్నారు. దీనిని అధిగమించాలంటే నిరంతరం అధ్యయనం చేసే దిశగా యువత ఆసక్తి చూపాల్సిన అవసరం ఉందన్నారు.

రాష్ట్రానికి ఆర్థిక వసరులను, అవకాశాలను కల్పించే కేంద్రంగా విశాఖ నగరం నిలుస్తుందన్నారు. స్టార్టప్, ఐడియా నేడు విలువైన ఆస్థులుగా నిలుస్తాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి యువతను నైపుణ్యాలతో సుసంపన్నం చేయడం లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు. హైఎండ్ స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలనే నిర్ణయం యువతలో నైపుణ్యాలు పూర్తిస్థాయిలో పెంపొందించడం లక్ష్యంగా జరుగుతోందన్నారు. విద్య, ఆరోగ్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యతను ప్రభుత్వం అందిస్తోందన్నారు. విద్యార్థులకు ఫీజులు చెల్లిస్తూ విద్యను అందించే బాధ్యతను ముఖ్యమంత్రి స్వీకరించడం గర్వకారణమన్నారు.

రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ మాట్లాడుతూ డిజిటల్ మార్కెటింగ్ వర్తమాన సమాజానికి ఎంతో ఉపయుక్తమన్నారు. మెరుగైన అవకాశాలు వస్తాయన్నారు. గూగుల్ సర్టిఫికేషన్ పొందడం మంచి పరిణామమన్నారు. సాఫ్ట్‌స్కిల్స్, లైఫ్ స్కిల్స్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. విద్యార్థులలో జీవన నైపుణ్యాలను పెంపొందించడం ఆవశ్యకమన్నారు. దీనిని గుర్తించి తదనుగుణంగా వారికి అవసరమైన శిక్షణ అందించడం జరగాలని సూచించారు.

క్రిష్ణ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.విజయ్ బాబు మాట్లాడుతూఏయూ సహకారంతో విద్యార్థులకు ఉపయుక్తంగా పనిచేస్తున్నామన్నారు. రీసెర్చ్ గైడెన్స్ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, ఏయూ పాలక మండలి సభ్యులు డాక్టర్ సి.చెచ్.వి.ఎం.కె హరి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### వినియోగదారులకు తక్షణ సేవలు

వ్యాపారంగం నూతన పోకడలు నడుస్తోంది. అధునాతన సాంకేతికతల సహాయంతో విశ్వవ్యాప్తంగా వ్యాపారం చేయడం నేడు అందు బాటులోకి వచ్చింది. సమయాన్ని, డబ్బుని ఆదాచేసే విధంగా డిజిటల్ మార్కెటింగ్ ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుంది. ఈ రంగంలో విద్యార్థులను సన్నద్ధం చేసే దిశగా పనిచేస్తున్నాము. దీనిలో భాగంగా గూగుల్ డిజిటల్ సర్టిఫీకేషన్ కోర్సును ముందుగా ఆచార్యులుగా మేము పూర్తిచేసి, విద్యార్థులను సర్టిఫికేషన్ చేయించడం జరిగింది.

-డాక్టర్ జి.శ్రీనివాస రావు, కోర్సు సమన్వయకర్త,
డాక్టర్ వి.ఎస్.క్రిష్ణ డిగ్రీ కళాశాల

### మెరుగైన అవకాశాలు లభిస్తాయి



డిజిటల్ యుగంలో జీవిస్తున్న ప్రస్తుత తరానికి అనుగుణంగా వ్యాపారం మార్పులు చెందుతోం ది. ఈ నేపథ్యంలో డిజిటల్ మార్కె టింగ్ ప్రధాన భూమిక పోషిస్తూ వ్యాపార సామ్రాజ్యాన్ని శాసిస్తోంది. భవిష్యత్తు లో ఈ రంగంలో మరిన్ని అవకాశాలు రావడం జరుగు తుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తుకు అనుగుణంగా అవసరమైన సర్టిఫీకేషన్ కోర్సును చేసాము.

**- ఏ.దేవి ,విద్యార్థిని**

### శక్తివంతమైన ఆయుధం



డిజిటల్ మార్కెటింగ్ అనేది నేటి సమాజ అవసరాలకు ఉపకరించే శక్తివంతమైన ఆయుధం వంటిది. ఈ రంగంలో అడుగిడటం అంటే అవకాశాలను అందింపుచ్చుకోవ డమే. కళాశాల అధ్యాపకులు ముందుగా కోర్సుపై అవగాహన కల్పించారు. తద్వారా దీని అవసరాన్ని, ప్రాధాన్యతను గుర్తించాము. గూగుల్ సర్టిఫీకేషన్ కావడంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా దీనిని కళాశాల చేపట్టింది.

**-పి.సునీత, విద్యార్థిని**

### నూతన జ్ఞానం పొందడం వీలయ్యింది



తరగతిలో అందించే పుస్తక జ్ఞానానికి భిన్నంగా ప్రత్యక్షంగా నేర్చుకునే అవకాశం ఈ కోర్సుతో ఏర్పడింది. అదే సమయం లో మాలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే విధంగా ఈ కోర్సు నిలచింది. అధ్యాపకుల ప్రోత్సాహం తో ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ఇటువంటి కోర్సును పూర్తిచేయడం అరుదు. ఈ కోర్సు పూర్తిచేసి ఏయూ వీసీ చేతుల మీదుగా సర్టిఫీకేట్ తీసుకోవడం చాలా గర్వంగా ఉంది.

**-వి.నిరీక్షణ, విద్యార్థిని**

### వర్తమాన సమాజానికి అనుగుణంగా



వర్తమాన సమాజానికి అనుగు ణంగా విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించడం జరుగుతోంది. దీనిలో భాగంగా ఉపాధిని అందిం చే కోర్సులు, నైపుణ్య శిక్షణ కార్య క్రమాలను అందిస్తున్నారు. ప్రతిష్టాత్మ కమైన గూగుల్ సంస్థ అందించే సర్టిఫీకేష న్‌ను మా కళాశాల విద్యా ర్థులు పూర్తిచేయడం అందా న్నిస్తోంది.

-డాక్టర్ ఐ.విజయ్ బాబు,
ప్రిన్సిపాల్, డాక్టర్ వి.ఎస్ క్రిష్ణ డిగ్రీ,పీజీ కళాశాల

# సీసీ కెమేరాలతో నిరంతర పర్యవేక్షణ సాధ్యం

**- డిసిఎంఎస్ విభాగంలో రూ 70 వేలతో ఏర్పాటు చేసిన పూర్వవిద్యార్థులు**

**-సిసి కెమేరాలను ప్రారంభించిన రిజిస్ట్రార్ ఆచార్య క్రిష్ణమోహన్**



**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :**ఆంధ్రవిశ్వవిద్యాలయం కామర్స్‌మేనేజ్‌మెంట్ విభాగంలో నూతనంగా ఏర్పాటు చేసిన సిసి కెమేరా వ్యవస్థను ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ విభాగాన్ని ర్యాగింగ్ రహితంగా నిలపడానికి, నిరంతర పర్యవేక్షణ జరపడానికి సిసి కెమేరా వ్యవస్థ ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. బోధన తరగతులను పరిశీలించడానికి, పరీక్షలు, ల్యాబ్‌లు సమర్ధవంతంగా నిర్వహించడానికి సైతం ఇవి ఉపకరిస్తాయన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతి ఆచార్య పి.విశ్వనాథం మాట్లాడుతూ 1994-95 బ్యాచ్‌లో ఎంబిఏ పూర్తిచేసిన పూర్వవిద్యార్థులు రూ 70 వేలతో వీటిని ఏర్పాటు చేసి విభాగానికి అందించారన్నారు. పూర్వవిద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వర్సిటీకి, విభాగానికి సహకారం అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సీసీ కెమేరాల సహాయంతో తరగతుల నిర్వహణపై నిరంతరం పర్యవేక్షణ సాధ్యపడుతుందన్నారు. అదే విధంగా విభాగంలో ర్యాగింగ్ సంఘటనలకు తావివ్వకుండా చర్యలు చేపట్టడానికి సీసీ కెమేరాలు ఉపకరిస్తాయన్నారు. విభాగం లో క్రమశిక్షణ పెంపొందించడానికి సైతం సీసీ కెమేరాలు ఎంతో సహాయకారిగా ఉంటాయన్నారు. విద్యార్థులను నిరంతరం మోనిటర్ చేయడానికి, వారికి తగిన సూచనలు అందించడానికి నూతన వ్యవస్థ సహాయకారిగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో విభాగ ఆచార్యులు ఎన్. కిషోర్ బాబు, బి. మోహన వెంకట రామ్,పూర్వ విద్యార్థి పి. వర్మ, విభాగ ఆచార్యులు, తదితరులు పాల్గొన్నారు.



